పైసలిస్తేనే.. ఫైల్ ముందుకు...

నేరుగా వెళ్తే కార్యాలయం చుట్టూ తిరగాల్సిందే..

రవాణా శాఖలో వసూళ్ల పర్వం..

పత్రాలపై ఏజెంట్ల కోడ్ ఉంటేనే ఫైల్ పాస్.. లేదంటే పక్కకు..

ఆదోని పట్టణంలోని రవాణా శాఖ కార్యాలయంలో పైసలిస్తేనే ఫైల్ కదులుతుంది. లేదంటే అది లేదు.. ఇది లేదు అంటూ అనేక కొర్రీలు పెడుతూ చెప్పులరిగేలా వాహనదారులను తిప్పిస్తారు. నేరుగా వెళ్తే పని కాదు.. అధికారులు, సిబ్బంది మామూళ్లకు అలవాటు పడి వాహనదారులను ముప్పుతిప్పలు పెడుతున్నారు. అదే ఏజెంట్ ద్వారా అయితే గంటలో పని అవుతుంది. డ్రైవింగ్ లైసెన్స్, రెన్యువల్, వాహనాల రిజిస్ట్రేషన్లు, ఆర్‌సి క్యాన్సిల్ తదితర పనుల కోసం వచ్చే వారి పత్రాలపై ఏజెంట్ల కోడ్ ఉంటేనే పాస్ అవుతాయి. లేదంటే వాటిని పక్కన పడేస్తుండడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

ఆదోని రవాణా శాఖ కార్యాలయం

ప్రజాశక్తి - ఆదోని రూరల్

ఆదోని పట్టణంలోని రవాణా శాఖ కార్యాలయానికి ప్రతి రోజూ లెర్నింగ్, శాశ్వత లైసెన్స్, రెన్యువల్, వాహనాల రిజిస్ట్రేషన్లు, ఆర్‌సిల తొలగింపు తదితర పనుల కోసం వందలాది మంది వాహనదారులు వస్తుంటారు. వాహనదారుల అసరాలను ఆసరాగా చేసుకొని కొంతమంది అధికారులు, సిబ్బంది వసూళ్ల పర్వానికి తెర లేపారు. ఏ శాఖలోనైనా కిందిస్థాయి సిబ్బంది తప్పు చేస్తే అధికారులకు ఫిర్యాదు చేస్తారు. కానీ రవాణా శాఖలో మాత్రం అధికారులే వసూళ్లకు పాల్పడుతుండడంతో వాహనదారులు ఎవరికి చెప్పాలో తెలియక దిక్కుతోచని స్థితిని ఎదుర్కొంటున్నారు. లెర్నింగ్ లైసెన్స్ కోసం స్లాట్‌లో బుక్ చేసుకుని ఆఫీస్‌కు వెళ్లిన దగ్గర నుంచి పూర్తయ్యే వరకు రవాణా శాఖ కార్యాలయంలో పెద్ద తతంగం నడుస్తుంది. కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న వారు, లేని వారిని సైతం ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ కోసం వచ్చేవారు కూడా డబ్బులు ఇవ్వనిదే టెస్ట్ పాస్ చేయడం లేదు. బైక్‌లతో పాటు ఆటోలు, కార్లు, లారీలు, ట్రాక్టర్లు, ఇలా కొత్తగా కొనుగోలు చేసిన రకరకాల వాహనాల రిజిస్ట్రేషన్ కోసం రవాణా శాఖకు రాక తప్పదు. ఏజెంట్ల ద్వారా పోయిన వారికే రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. ఏజెంట్లు ఫైల్ మీద తమ కోడ్ భాష వేస్తారు. అది ఉంటేనే పాస్ చేస్తారు. లేదంటే అనేక కొర్రీలు పెడుతూ రిజిస్ట్రేషన్ చేయకుండా ఆపుతున్నారు. కార్యాలయ సిబ్బంది, ఏజెంట్లకు అధికారులకు మధ్యవర్తులుగా ఉంటూ వసూళ్లు చేస్తున్నారు. అయితే ఇవేమీ తెలియనట్టుగా అధికారులు చూసీచూడట్టుగా ఉంటున్నారు.

కార్ టెస్టింగ్ చూపించేందుకు రూ.300

ఆదోని మండలంలోని ఓ వ్యక్తి టూ వీలర్ అండ్ ఫోర్ వీలర్ శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. అతడి వద్ద కారు లేకపోవడంతో అక్కడున్న వ్యక్తి వాహనం నడిపి చూపించాలని అధికారి చెప్పాడు. అనంతరం ఆ కారు వ్యక్తికి రూ.500 చెల్లించాలని ఆదేశించాడు. ఎందుకివ్వాలని నిలదీసినా వినకపోవడంతో తన వద్ద ఉన్న రూ.300 చెల్లించి వెళ్లిపోయాడు. ఇలా ఒకటి కాదు రెండు కాదు నిత్యం 200 నుంచి 300 మంది రవాణా శాఖకు వస్తుంటారు. వీరి వద్ద నుంచి అధికారులు, సిబ్బంది కుమ్మక్కై ముక్కుపిండి డబ్బులు వసూలు చేస్తున్నారు.

కార్యాలయంలో ఇటీవల చోటుచేసుకున్న ఘటనలు..

- ఇటీవల మంత్రాలయం వచ్చిన కర్ణాటక భక్తుడిని ఎంవిఐ వాహన పత్రాలు అడిగారు. భక్తుడు ఎందుకు చూపించాలని ఎంవిఐ ప్రశ్నించినందుకు కిలోమీటర్ వరకు కారు బ్యాట్ నెట్‌పై ప్రయాణం, చివరకు విధులకు ఆటంకం కలిగించాడని కేసు పెట్టడంతో 14 రోజుల పాటు రిమాండ్‌కు వెళ్లాడు.
- నాలుగు రోజుల క్రితం కార్యాలయ సిబ్బంది ఏజెంట్ కార్యాలయానికి వెళ్లి మరీ వసూళ్లు చేశారు. అయితే ఏజెంట్, కార్యాలయ సిబ్బంది మధ్య మాట మాట పెరిగి తీవ్ర ఘర్షణకు దారి తీసింది. ఈ వీడియో సోషల్ మీడియాలో చెక్కలు కొడుతున్నాయి.
- పట్టణానికి చెందిన ఓ విద్యార్థి 2 వీలర్ లైసెన్స్ కోసం ఏజెంట్లను సంప్రదించకుండా నేరుగా వెళ్లాడు. ఆ ఫైల్ మీద ఏజెంట్ కోడ్ భాష లేకపోవడంతో ఆ ఫైల్‌ని అధికారులు తిరస్కరించారు.
- ఆదోని పట్టణానికి చెందిన ఓ యువకుడు వాహనం ఆర్‌సి తొలగించేందుకు నేరుగా రవాణా శాఖ కార్యాలయానికి వెళ్లాడు. దీంతో కార్యాలయ సిబ్బంది యువకుడిని రెండు నెలల పాటు కార్యాలయం చుట్టూ తిప్పించారు.

ఏజెంట్లతో గొడవ పడుతున్న ఆర్‌టిఒ కార్యాలయం సిబ్బంది

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు మృతి

- కాల్వబుగ్గ సమీపంలో ముగ్గురు, క్రిష్ణాపురం వద్ద ఒకరు..

- ఐదుగురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్/కోడుమూరు రూరల్

కర్నూలు జిల్లాలో గురువారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు మృతి చెందారు. ఓర్వకల్లు మండలంలోని కాల్వబుగ్గ గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై ట్రాక్టర్, కారు ఢీకొని ముగ్గురు మృతి చెందారు. కోడుమూరు మండలం క్రిష్ణాపురం దాటి గుండ్లకొండ వాగు వద్ద బొలెరో, బైక్ ఢీకొని ఒకరు మృతి చెందారు.

మృతి చెందిన కమాల్ బాషా

మృతి చెందిన మున్ని

ఓర్వకల్లు ఎస్ఐ సునీల్ కుమార్ తెలిపిన వివరాల మేరకు.. కడప జిల్లా మైదుకూరు నుంచి వ్యక్తిగత పనుల నిమిత్తం స్కార్పియో కారులో హైదరాబాద్ వెళ్లిన కమల్ బాషా కుటుంబ సభ్యులు, బంధువులు తిరుగు ప్రయాణమయ్యారు. కాల్వబుగ్గ సమీపంలోకి రాగానే మిడుతూరు నుంచి నంద్యాలకు బండల లోడుతో ముందు వెళుతున్న ట్రాక్టర్‌ను ఢీకొన్నారు. ఈ ఘటనలో స్కార్పియోలో ప్రయాణిస్తున్న కమాల్ బాషా (55), మున్ని(45) అక్కడికక్కడ మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన ఆరుగురిని చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మూడు నెలల చిన్నారి షేక్ నదియా మృతి చెందింది. రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన వారికి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రమాద సమయంలో కారులో ఏడుగురు ప్రయాణిస్తుండగా ట్రాక్టర్‌లో డ్రైవర్ మాత్రమే ఉన్నాడు. ఇన్నోవా కార్ డ్రైవర్ శ్రీహరి, ట్రాక్టర్ డ్రైవర్ ఇంతియాజ్ బాషాలపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

నుజునుజ్జు అయిన స్కార్పియో ముందుభాగం

కోడుమూరు రూరల్ : క్రిష్ణగిరి మండలం జి.మల్లాపురం గ్రామానికి చెందిన కొత్తపల్లి వారధి హేమంత్, అతని స్నేహితుడు హరిజన శంకర్‌లు పంట పొలానికి పురుగు మందు కోసమనిమోటార్ సైకిల్‌పై కొత్త మల్లాపురం గ్రామం నుండి కోడుమూరుకు బయలుదేరారు. సాయంత్రం 6:40 గంటల సమయంలో క్రిష్ణాపురం దాటి గుండ్లకొండ వాగు వద్ద కోడుమూరు వైపు వస్తుండగా ఎదురుగా వచ్చిన బొలెరో వాహనం బైక్‌ను ఢీకొట్టింది. హేమంత్ అక్కడికక్కడే మృతి చెందాడు. శంకర్‌కు బలమైన గాయమై కర్నూలు గవర్నమెంట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతుడి తండ్రి కొత్తపల్లి వారధి గిడ్డయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ఎస్ఐ డివై.స్వామి దర్యాప్తు చేపట్టారు.

నేడు, రేపు డివైఎఫ్ఐ జిల్లా మహాసభ

- జయప్రదం చేయండి : రాష్ట్ర సహాయ కార్యదర్శి శిరీష

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

కర్నూల్ నగరంలోని కార్మిక కర్షక భవన్‌లో శుక్ర, శనివారం రెండ్రోజుల పాటు జరుగు డివైఎఫ్ఐ జిల్లా 19వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శిరీష కోరారు. కోరారు. గురువారం స్థానిక సుందరయ్య భవన్‌లో డివైఎఫ్ఐ జిల్లా యువతుల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి శిరీష మాట్లాడుతూ అందరికీ విద్య, ఉపాధి కోసం, భారతదేశంలో తరతరాలుగా కొనసాగుతున్న కుల, మత, లింగ, ప్రాంత వివక్షకు వ్యతిరేకంగా పోరాడుతున్న సంఘం డివైఎఫ్ఐ అన్నారు. అనేక పోరాటాలు, సేవా కార్యక్రమాలు చేపట్టి దేశంలోనే గర్వించదగ్గ గుర్తింపు సాధించిన సంఘమన్నారు. జిల్లా మహాసభ జరుగుతున్న సందర్భంగా జిల్లాలోని యువతీ యువకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. జిల్లాలో డివైఎఫ్ఐ డీఎస్సీ, గ్రూప్-2, కానిస్టేబుల్, అనిమల్ హస్బండరీ నోటిఫికేషన్ల కోసం, అలాగే స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, రోడ్లు, విద్యుత్ తదితర సమస్యలపై ఆందోళనలో పోరాటాలు నిర్వహించినట్లు తెలిపారు. అలాగే యువతీ యువకులను మంచి మార్గంలో నడిపించడానికి అనేక సదస్సులు, సమావేశాలు, సెమినార్లు నిర్వహించామన్నారు. నార్కోటిక్ డ్రగ్స్, నిరుద్యోగం అంతం-డివైఎఫ్ఐ పంతం నినాదంతో అవగాహన సదస్సులను నిర్వహించినట్లు తెలిపారు. గత మూడు సంవత్సరాలలో డివైఎఫ్ఐ చేసిన పోరాటాలు, ఆటల పోటీలు, యూత్ సదస్సులను సమీక్షించి రాబోయే కాలంలో మరింత మెరుగ్గా ఎలా చేయాలి, కర్నూలు జిల్లా అభివృద్ధికి జిల్లాలో సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలని, పరిశ్రమలను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేయబోతున్నామని తెలిపారు. సమావేశంలో ఈ.రాధ, ప్రత్యూష, వరలక్ష్మి, షాహిన్, సుకన్య, ఎం.రాధ, మాలన్, విజయ లక్ష్మి, వేనమ్మ, సోనియా తదితరుల పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డివైఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి శిరీష

కార్పొరేటుకు ధీటుగా విద్యాబోధన

- మంత్రి టిజి.భరత్

- జిల్లా వ్యాప్తంగా మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం

- పాల్గొన్న ఎమ్మెల్యేలు, అధికారులు

కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి టిజి భరత్

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం గురువారం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులతో కలిసి ప్రజాప్రతినిధులు అధికారులు సహపంక్తి భోజనాలను చేశారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటల పోటీలను నిర్వహించారు. పాఠశాల, కళాశాల ప్రాంగణంలో మొక్కల పెంపకం కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థులకు సంబంధించిన ప్రగతి నివేదికలను తల్లిదండ్రులకు అందజేశారు. కర్నూల్ నగరంలోని టౌన్ మోడల్ పాఠశాల, జూనియర్ కళాశాలలో జరిగిన సమావేశంలో మంత్రి టీజీ భరత్ పాల్గొన్నారు. వెల్దుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ పాల్గొన్నారు. కర్నూల్ నగరంలోని స్థానిక కెవిఆర్ బాలికల జూనియర్ కళాశాలలో జిల్లా వృత్తి విద్యాధికారి సురేష్ బాబు పాల్గొన్నారు.

కర్నూల్ నగరంలోనిప్రభుత్వ టౌన్ మోడల్ జూనియర్ కళాశాల, పాఠశాలలో జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా విద్యాబోధన అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. విద్య మన భవిష్యత్తుని నిర్ణయిస్తుందని, విద్యార్థులు ఈ విషయంపై శ్రద్ధ వహించి తమ భవిష్యత్తును తీర్చుదిద్దుకునే కోవాలని కోరారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థులను వారికి ఇష్టమైన విద్యను అభ్యసించే విధంగా ప్రోత్సహించాలన్నారు. వారికి ఇష్టం లేని విషయంలో బలవంతంగా వ్యవహరించ రాదని తెలిపారు. ఈ సమావేశాన్ని తల్లిదండ్రులు చక్కగా వినియోగించుకొని పాఠశాలల్లో తమ పిల్లల చదువు, వ్యవహారం ఏ విధంగా ఉన్నదని టీచర్ల ద్వారా తెలుసుకోవాలని కోరారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నామని తెలిపారు. విద్యార్థులకు మంచి పోషకాహారం ఉండాలన్న ఉద్దేశంతో సన్నబియ్యం సరఫరా చేయిస్తున్నారని, స్కూల్ యూనిఫారాలు, బ్యాగులు, పుస్తకాలు, షూస్ మొదలగునవి నాణ్యమైన ఉత్పత్తులను ఎంచుకొని అందిస్తున్నారని తెలిపారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతూ ఉంటే అంతమందికి తల్లికి వందనం అమలు చేస్తున్నామన్నారు. సమావేశంలో ప్రిన్సిపల్ పద్మావతి లెక్చరర్ రెహమాన్, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

కెవిఆర్ జూనియర్ కళాశాలలో.. : కర్నూల్ నగరంలోని స్థానిక కెవిఆర్ బాలికల జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం నిర్వహించారు. ప్రిన్సిపల్ లాలప్ప ఆధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా జిల్లా వృత్తి విద్యాధికారి సురేష్, జనసేన పార్టీ కర్నూల్ నియోజకవర్గం ఇన్చార్జి అర్షద్, రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ కే చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ఒకేషనల్ జూనియర్ కళాశాలలో : కర్నూల్ నగరంలోని బి క్యాంపు ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ యస్. నాగస్వామి నాయక్ కళాశాల సమగ్ర అబివృద్ధి నివేదికను సమర్పించారు. కార్యక్రమానికిరిటైర్డ్ అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మి నరసయ్య పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు తల్లి దండ్రుల చేత ప్రతిజ్ఞ చేయుంచారు. కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్, పేరెంట్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

నారాయణ పాఠశాలలో.. : విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో విలువైందని డాక్టర్ పి మోక్షేశ్వరుడు తెలిపారు. స్థానిక మాధవనగర్‌లోని నారాయణ పాఠశాలలో ప్రిన్సిపాల్ మహమ్మద్ ఆల్తాఫ్ అధ్యక్షతన గురువారం తల్లిదండ్రులు ఉపాధ్యాయుల పరిచయ సమావేశం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటి పచ్చదనంపై అవగాహన పెంచుకున్నారు. వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి, రాధ, ఏడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వెల్దుర్తి : తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల మధ్య బంధాన్ని బలోపేతం చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌ను నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పేర్కొన్నారు. వెల్దుర్తి మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లా విద్యా శాఖా మంత్రి పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్‌పై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. విద్యార్థులకు యూనిఫామ్స్, కిట్స్, పాఠశాలల్లో మౌలిక వసతుల ఏర్పాటు తదితర అంశాలతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పాఠశాలలో ఉన్న సమస్యలను ఒక నెలలోపు పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. తొలుత జిల్లా కలెక్టర్ విద్యార్థుల అటెండెన్స్ రిజిస్టర్‌లను పరిశీంచి విద్యార్థులు హాజరుపై ఆరా తీశారు. అనంతరం విద్యార్థులకు గ్రీన్ పాస్పోర్ట్‌తో పాటు కలెక్టర్ మొక్కలను అందచేశారు. డీఈవో శామ్యూల్ పాల్, తహసీల్దార్ చంద్రశేఖర్ వర్మ, హెడ్ మాస్టర్ చంద్రావతి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ రాజేష్, జడ్పీటిసి సుంకన్న, మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.


విద్యార్థినులతో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

పిల్లల సంరక్షణ, అభివృద్ధి

తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల బాధ్యత

- డిఎంహెచ్ఒ డాక్టర్ శాంతికళ

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

పిల్లల అభివృద్ధి, సంరక్షణ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమాన బాధ్యత అని డిఎంహెచ్ఒ డాక్టర్ శాంతికళ తెలిపారు. గురువారం పెద్దపాడు మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డిఎంహెచ్ఒ డాక్టర్ పి.శాంతికళ హాజరయి మాట్లాడారు. పిల్లలు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువులో ముందంజ వేస్తారని తెలిపారు. వంటశాల పరిశుభ్రంగా ఉండాలని, వంట వండే వారు కూడా పరిశుభ్రత పాటించాలని సూచించారు. అనంతరం పిల్లలకు, తల్లిదండ్రులకు మొక్కలు పంపిణీ చేశారు. ఆర్‌బిఎస్‌కె ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మహేశ్వర ప్రసాద్, డెమో శ్రీనివాసులుశెట్టి, ప్రధానోపాధ్యాయులు ఫయాజ్, డిప్యూటీ డెమో చంద్రశేఖర రెడ్డి, ఆర్‌కెఎస్‌కె మల్లికార్జున పాల్గొన్నారు. అలాగే కల్లూరు అర్బన్ ముజఫర్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత (ఉర్దూ) పాఠశాలలో మెగా పేరెంట్స్ సమావేశం ఘనంగా నిర్వహించారు. మాధవి నగర్‌లోని రవీంద్ర ఇంగ్లీషు మీడియం స్కూల్, రెవెన్యూ కాలనీలోని రవీంద్ర టాలెంట్ స్కూల్‌లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం కరస్పాండెంట్ పిబివి సుబ్బయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ స్రవంతి, జి.హర్షవర్ధన రెడ్డి హాజరయ్యారు. **పత్తికొండ** పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విశ్వవిద్యాలయంలో మెగా పేరెంట్స్ మీటింగ్ ప్రిన్సిపల్ షబానా అధ్యక్షతన నిర్వహించారు. పత్తికొండ ఆర్‌డిఒ భరత్ నాయక్ మాట్లాడుతూ... విద్యార్థులు పట్టదలతో చదివి ఉన్నత శిఖరాలను అవరోధించాలని ఆకాంక్షించారు. పాఠశాల చైర్మన్ పార్వతి, వైస్ చైర్మన్ జయలక్ష్మి, ఉపాధ్యాయుల బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు. అలాగే పత్తికొండలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలోని మెగా పేరెంట్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు హారిన అధ్యక్షతన ఆర్‌డిఒ భరత్ నాయక్, ఎంపీడీవో కవిత, పత్తికొండ అర్బన్ సీఐ జయన్న పాల్గొని మాట్లాడారు. చైర్మన్ ఎస్ సువర్ణ, వైస్ చైర్మన్ రవీందర్ నాయక్ పాల్గొన్నారు. **సిబెళగల్** హైస్కూల్‌లో మెగా పేరెంట్స్ డేకు కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరి హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత చదువులపై ఆసక్తి పెంచుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థులను తమ పిల్లలుగా భావిస్తున్న ఉపాధ్యాయులకు గౌరవం ఇవ్వాలని, బోధనలో కొట్టారని, తిట్టారని అసహ్యహించుకోరాదని గురు భక్తిని చాటాలని కోరారు. అలాగే ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య దొరుకుతుందని, ప్రతి ఒక్కరినీ ఇక్కడే చదివించుకోవాలన్నారు. **కోడుమూరు (రూరల్)**లోని కెవిఆర్ మెమోరియల్ జూనియర్ కళాశాలలో మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కోడుమూరు సర్పంచ్ బి.భాగరత్న హాజరై ఇలాంటి కార్యక్రమాల ద్వారా టీచర్స్‌కు పేరెంట్స్ కు మంచి అనుబంధం ఏర్పడి పిల్లల అభివృద్ధికి సాధ్యపడునని వివరించారు. ముందుగా హాజరైన పేరెంట్స్‌కు పుష్పాలతో స్వాగతం పలికారు. అలాగే కోడుమూరు మోడల్ స్కూల్‌లో టిడిపి మండల అధ్యక్షులు రామకృష్ణారెడ్డి మాట్లాడారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండిమంచి చదువులు చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. మండల కన్వీనర్ రామకష్ణారెడ్డిని ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు సన్మానించారు. టిడిపి పట్టణ అధ్యక్షులు గంగాధర్ నాయుడు పాల్గొన్నారు.

బెళగల్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దస్తగిరి

మొక్కలు అందిస్తున్న డిఎంహెచ్ఒ డాక్టర్ శాంతి కళ

పత్తికొండ : మాట్లాడుతున్న ఆర్‌డిఒ భరత్ నాయక్

కోడుమూరులో మాట్లాడుతున్న నాయకులు

జిల్లా అధికారుల ఆదేశాలు బేఖాతరు

మాట్లాడుతున్న ఈ.పుల్లారెడ్డి

- పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా స్పందించడం లేదని, కొన్ని సమస్యలపై జిల్లా అధికారి ఇచ్చిన ఆదేశాలను సైతం స్థానిక అధికారులు పాటించడం లేదని పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఉదయం పిపిఎస్ఎస్ విస్తృత సమావేశం ఎండి యూనిస్ అధ్యక్షతన స్థానిక కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వరప్రసాద్,జిలాని,పురుషోత్తం రెడ్డి, శ్రీనివాసులు, ప్రభాకర్ రెడ్డి, పీటర్ అనేక సమస్యలు సమావేశం దృష్టికి తెచ్చారు. శివారు కాలనీల లో రోడ్లు, మురికి కాలువల నిర్మాణాలు చేపట్టకుండా నగరపాలక సంస్థ అధికారులు వివక్షత చూపుతున్నారని పలు కాలనీల ప్రతినిధులు విమర్శించారు. చిన్న చిన్న కారణాలు చూపి పేదల పిల్లలకు తల్లికి వందనం నిలిపివేశారని, ప్రభుత్వం స్పందించి విద్యార్థులందరికీ ఈ పథకాన్ని వర్తింప చేయాలని కోరారు. స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని సమావేశం తీర్మానించింది. నాసిరకం పనులు చేస్తూ ప్రజాధనం వథా చేస్తున్న విషయాన్ని నిఘా సంస్థల దృష్టికి తీసుకెళ్తామన్నారు. గార్గేయపురం చెరువు, వాగుల కబ్జాలపైనా, అవసరంలేని 60 అడుగుల రోడ్డు రద్దు చేయాలని, స్థానిక సమస్యలు, విద్య, వైద్య రంగాల్లో సమస్యలు, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం కషి చేయాలని సమావేశం తీర్మానించింది. కొన్ని కాలనీలలో జరుగుతున్న దొంగతనాల గురించి పోలీసు అధికారుల దృష్టికి తేవాలని కొందరు కోరారు. సమావేశంలో ఎస్.రమణ గౌడ్, ఎస్ అన్వర్ భాష, సివి వర్మ, ఎంఏ.సర్దార్, జి.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

యాంటీ ఈవ్ టీజింగ్ బీట్‌ల తనిఖీ

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

ఈవ్ టీజింగ్, ఆకతాయి పనులకు పాల్పడే వారిపై ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు హెచ్చరించారు. గురువారం కర్నూలు డీఎస్పీ జె.బాబు ప్రసాద్ మూడు పోలీసు బృందాలతో యాంటీ ఈవ్ టీజింగ్ బీట్‌లను తనిఖీ చేయించారు. కర్నూలు నగరంలోని రవీంద్ర భారతి జూనియర్ కళాశాల- కృష్ణానగర్, కేశవ రెడ్డి స్కూల్, గుడ్ షప్పర్ట్ స్కూల్, తదితర స్కూళ్లు , కళాశాల పరిసర ప్రాంతాల్లో యాంటీ ఈవ్ టీజింగ్ బీట్‌లను పోలీసు అధికారులు తనిఖీ చేశారు. ఈవ్ టీజింగ్, ఆకతాయిల వల్ల ఏవైనా ఇబ్బందులుంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లావ్యాప్తంగా ఈవ్ టీజింగ్‌ను అరికట్టాలని, విద్యార్థినులపై జరిగే అసభ్య ప్రవర్తనలను పూర్తిగా నియంత్రించాలనే సంకల్పంతో వివిధ పాఠశాలలు, కళాశాలల వద్ద రోజూ జిల్లావ్యాప్తంగా 36 ఈవ్ టీజింగ్ బీట్లలో విధులు నిర్వర్తిస్తున్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న సిఐ విక్రమ్ సింహ

ఆక్వా హబ్‌గా ఆంధ్రప్రదేశ్

- టిడిపి ఇన్‌ఛార్జి రాఘవేంద్ర రెడ్డి

మాట్లాడుతున్న టిడిపి ఇన్‌ఛార్జి రాఘవేంద్ర రెడ్డి

ప్రజాశక్తి - కోసిగి

ఆక్వా హబ్‌గా ఆంధ్ర ప్రదేశ్ మొదటి స్థానంలో ఉందని టిడిపి ఇన్‌ఛార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి, మత్స్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ రఘునాథ్ బాబు తెలిపారు. గురువారం మండలంలోని తుంబిగనూరు గ్రామ సమీపంలో ఉన్న చేపల చెరువుల పెంపకందారుల వద్ద చెరువు కట్టపై టిడిపి మండల అధ్యక్షులు [illegible] అధ్యక్షతన చెరువుల నిర్వాహకులు పురుషోత్తం గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ చేపల రైతు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మండలంలో 557 ఎకరాల్లో 84 మంది రైతులు చేపలు, రొయ్యల పెంపకం చేపడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపల పెంపకందారుల కోసం సబ్సిడీతో కూడిన అనేక రకాల సంక్షేమ పథకాలు అందిస్తోందన్నారు. దేశవ్యాప్తంగా 40 శాతం చేపలను రాష్ట్రం ఎగుమతి చేస్తోందన్నారు. చేపలు తినడం ఆరోగ్యానికి మంచిదన్నారు. చిన్నపిల్లలు, గర్భిణులు చేపలను తినటం అలవాటు చేసుకోవాలన్నారు. స్థానికంగా ఉన్న రైతులు విద్యుత్ బిల్లుల ఇబ్బందులు పడుతున్నామని, ప్రభుత్వం నుంచి సబ్సిడీ రూపంలో అందజేయాలని తెలిపారు. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సబ్సిడీతో కూడిన విద్యుత్ అందించేందుకు కృషి చేస్తామన్నారు. మత్స్య శాఖ అధికారి అసిస్టెంట్ పర్యవేక్షకులు నాగరాజు, టిడిపి నాయకులు ముత్తురెడ్డి, రామిరెడ్డి, గోపాల్, నజీర్, వెంకటేష్, నర్సప్ప, భీమయ్య పాల్గొన్నారు.

సిఐటియు మండల కమిటీ ఎన్నిక

- అధ్యక్ష, కార్యదర్శులుగా కరుణాకర్, నబి రసూల్

సిఐటియు మండల నూతన కమిటీ

ప్రజాశక్తి - గోనెగండ్ల

గోనెగండ్ల ప్రభుత్వ స్మృతి ఆవరణలో సిఐటియు మండల నాయకులు వీరన్న గౌడ్ అధ్యక్షతన మండల కమిటీని ఎన్నుకున్నారు. సిఐటియు జిల్లా నాయకులు ఎమ్‌డి.ఆనంద్ బాబు సమావేశానికి హాజరై మాట్లాడారు. సంఘటిత, అసంఘటిత రంగంతోపాటు స్కీం వర్కర్ల సమస్యలపై దేశవ్యాప్తంగా పోరాడే, సిఐటియుగా ఎవరికి ఎక్కడ సమస్య వచ్చినా స్పందించే నాయకత్వంగా తయారు కావాలని కోరారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా బి.కరుణాకర్, ప్రధాన కార్యదర్శిగా నబి రసూల్, ఉపాధ్యక్షులుగా నీరజ, బతకన్న, వీరన్న గౌడ్, షైమూన్, సహాయ కార్యదర్శులుగా పుష్పావతి, వరలక్ష్మి, వేణుగోపాల్, వెంకటేశ్వరమ్మ, సుశాంతి, సుజాత, రాఘవేంద్ర, కమిటీ సభ్యులుగా మనెప్ప, అనసూయ, వరలక్ష్మి, హనుమంతు, బందే, రత్నమ్మ, పద్మావతి, యశోదమ్మ, కె.లక్ష్మి, జైనాబీ, మల్లేశ్వరి, ఎం.నాగలక్ష్మి, ప్రమీల, వేదవతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఎమ్మెల్యే నోరు అదుపులో పెట్టుకోవాలి

- నేడు విస్తృత స్థాయి సమావేశం - మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ఎమ్మెల్యే పార్థసారథి నోరు అదుపులో పెట్టుకోవాలని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి హెచ్చరించారు. గురువారం స్థానిక స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బసాపురం ఎస్ఎస్ ట్యాంకు పరిశీలించడానికి వెళ్లిన ఎమ్మెల్యే పార్థసారథి 'మాజీ ఎమ్మెల్యే గాడిదలు కాశారా అని' అన్న మాటలకు 'ఎమ్మెల్యే గాడిదల పళ్లు తోముతున్నారా' అని విమర్శించారు. ఏదైనా పాలనలో ఎంత బడ్జెట్ తీసుకొచ్చారో ప్రజలకు వివరించాలన్నారు. శుక్రవారం పట్టణంలోని రోషన్ గార్డెన్స్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహించే వైసిపి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. వైసిపి సీనియర్ నాయకులు చంద్రకాంత్ రెడ్డి, నాయకులు వినోద్ రెడ్డి, నన్ని, దేవా, పరిగెల నారాయణ, తాయన్న, నల్ల నల్లారెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి

డ్రగ్స్, గంజాయి రహిత సమాజమే లక్ష్యం

- ఈగల్ ఐజి ఆకె రవి కృష్ణ, ఎస్పీ విక్రాంత్ పాటిల్
- వైభవంగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్

దేవనకొండలో గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న ఈగల్ ఐజి రవి కృష్ణ, ఎస్పీ విక్రాంత్ పాటిల్

దేవనకొండలో మాట్లాడుతున్న ఎంపీ

ఎమ్మిగనూరులో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే బీవీ

ప్రజాశక్తి- దేవనకొండ

డ్రగ్స్, గంజాయి రహిత సమాజమే లక్ష్యమని రాష్ట్ర ఈగల్ ఐజి ఆకె రవికృష్ణ, ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. గురువారం మండలంలోని కప్పట్రాళ్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు ప్రశాంతి అధ్యక్షతన మెగా టీచర్స్, పేరెంట్, విద్యార్థులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గతేడాది 10, 9వ తరగతుల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తల్లిదండ్రు లు విద్యార్థులను ఉన్నతంగా చదివించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలన్నారు. సమిష్టి కృషితో డ్రగ్స్‌ను పారదోలుదామని, 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటూ అందరితో ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్ నిషేధిత గ్రామంగా రాష్ట్రంలోనే కప్పట్రాళ్ల మొదటి స్థానంలో నిలుస్తోందన్నారు. 10వ తరగతి ఫలితాల్లో వందశాతం ఫలితాలు సాధించాలని తెలిపారు. రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ ఛైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, పత్తికొండ డీఎస్పీ వెంకట్రామయ్య, దేవనకొండ సిఐ వంశీనాథ్, ఎంపిటిసి చింతమాను రూపమ్మ, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రామరాజు, పాఠశాల కమిటీ ఛైర్మన్ రమేష్ నాయుడు, ఎఇ అక్బర్ బాషా, సేవ్ ట్రీస్ మేనేజర్ బి.నారాయణ, నవ యూత్ అసోసియేషన్ సిఇఒ యు.నరసింహులు, ఈగల్ టీం ఎస్ఐ సుజన్ కుమార్, గ్రామస్తులు మల్లికార్జున, మధు, ఈరన్న, ఎల్ఐసి రాజు, చింతమాను రవికుమార్ పాల్గొన్నారు. అలాగే దేవనకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఆర్‌టిసి రీజినల్ ఛైర్మన్ పూల నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నజీర్ అహ్మద్, ఎంఇఒలు తిమ్మారెడ్డి, విజయనిర్మల దేవి, తహశీల్దార్ రామాంజనేయులు, ఎంపిడిఒ జ్యోతి, టిడిపి మండల నాయకులు ఉచ్చీరప్ప, రామారావు నాయుడు, రాజశేఖర్ గౌడ్, మల్లికార్జున గౌడ్, సర్పంచి భర్త బండ్లయ్య, బడిగింజల రంగన్న, వీరేష్, మలకన్న, వెలమకూరు సర్పంచి భాస్కర్ పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు పట్టణంలోని వీవర్స్ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పలువురు ఉపాధ్యాయులను ఎమ్మెల్యే సన్మానించారు. వికలాంగ విద్యార్థులకు ట్రై సైకిళ్ల పంపిణీ చేశారు. అలాగే పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ మల్లయ్య, ఎమ్మిగనూరు టౌన్ సిఐ శ్రీనివాసులు, టిడిపి పట్టణ అధ్యక్షుడు మాచాని మహేష్, వార్డు అధ్యక్షులు మహేంద్ర బాబు, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ గర్జప్ప, ప్రధానోపాధ్యాయులు నాగభూషణ్ రెడ్డి పాల్గొన్నారు.

ఆదోని మున్సిపల్ నెహ్రూ మెమోరియల్ హై స్కూల్‌లో ప్రధానోపాధ్యాయుల ఫయాజ్ ఆధ్వర్యంలో తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే పార్థసారథి హాజరయ్యారు. ఎంఇఒ శ్రీనివాసులు, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ ఉరుకుంద, డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ సత్యవతి హాజరయ్యారు. అంతకుముందు ఎన్‌సిసి విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. ఆదోని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ సంజయ్ ఆధ్వర్యంలో పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ హాజరై మాట్లాడారు. అంతకుముందు తల్లిదండ్రులకు గులాబీ పువ్వు ఇస్తూ విద్యార్థినులు పాదాభివందనం చేశారు. జనసేన పట్టణ అధ్యక్షులు రేణువర్మ, లెక్చరర్లు వేదవతి, రంగన్న, బాబు, శివయ్య, శ్రీనివాసులు, అయ్యమ్మ ఉన్నారు. అలాగే పట్టణంలోని పద్మావతి ఒకేషనల్ కళాశాలలో కరస్పాండెంట్ విరుపాక్షి ఆధ్వర్యంలో మీటింగ్ నిర్వహించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుద్ధారెడ్డి, సీనియర్ నాయకులు గునబాగు గోపాల్ హాజరై మాట్లాడారు. అలాగే పట్టణంలోని నోబుల్ ఒకేషనల్ కళాశాలలో పేరెంట్స్ డేను కరస్పాండెంట్ సంగటి దేవదానం ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థుల చేత వారి తల్లిదండ్రులకు పాదాభివందనం చేయించారు. **కోసిగి**లోని కెజిబివిలో ఆత్మీయ సమావేశానికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాల ప్రిన్సిపాల్ షబాన ఆజ్మీన్ ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. పాఠశాలలో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.20 వేలు సహాయం అందజేశారు. గతేడాది 10వ తరగతి, ఇంటర్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించారు. తెలుగు వాణిజ్య విభాగం జిల్లా ఉపాధ్యక్షులు భరద్వాజ్ శెట్టి, తెలుగు యువత మండల అధ్యక్షులు నాడిగేని మహాదేవ, టౌన్ అధ్యక్షులు పంపాపతి, సీనియర్ నాయకులు నాడిగేని వీరారెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు మారెప్ప, ఎంపిటిసి రాజు, ఐ టిడిపి నియోజకవర్గ అధ్యక్షులు సల్మాన్ రాజు పాల్గొన్నారు. **గోనెగండ్ల**లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నాగభూషణం ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ సమావేశం నిర్వహించారు. డిఎస్‌పి బాలచంద్రారెడ్డి, ఎంపిడిఒ మణిమంజరి, ఎంఇఒ-2 నీలకంఠ, డాక్టర్ రంగ రవళి, సర్పంచి హైమావతి, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ రంజాన్, పంచాయతీ కార్యదర్శి సతీష్, కురువ కార్పొరేషన్ మెంబర్ రామకృష్ణ పాల్గొన్నారు. **మంత్రాలయం** జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.అనురాధ మాట్లాడుతూ... విద్యార్థులకు సూచనలు చేశారు. తహశీల్దార్ కె.రమాదేవి, ఎంపిడిఒ నూర్జహాన్, ఎఇఒ రాఘన్న, ప్రధానోపాధ్యాయులు హంపయ్య పాల్గొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతామని జనసేన ఇన్‌ఛార్జి వాల్మీకి లక్ష్మన్న, టిడిపి పట్టణ ఇన్‌ఛార్జి బి.వరదరాజులు, ఎంపిటిసి మేకల వెంకటేష్, మంచాల సొసైటీ సహకార సంఘం డైరెక్టర్ డిసి.తిమ్మప్ప, విద్యా కమిటీ ఛైర్మన్ మద్రి నరసింహ తెలిపారు. పాఠశాలలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు టిడిపి జనసేన నాయకులు రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. 2024-25లో క్రీడల్లో జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన ముస్కాన్‌కు లక్ష్మన్న రూ.5 వేలు, సింగిల్ విండో డైరెక్టర్ తిమ్మప్ప రూ.5 వేలు, టిడిపి పట్టణ ఇన్‌ఛార్జి వరదరాజులు స్పోర్ట్స్ కిట్టు కొనుగోలుకు రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. **చిప్పగిరి** కెజిబివిలో బాలికల పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి డాక్టర్ రంగనాథ్ బాబు, టిడిపి సీనియర్ నాయకులు, మాజీ జడ్‌పిటిసి మీనాక్షి నాయుడు, సర్పంచి దాసరి గోవిందరాజులు, ఎంపిటిసి ఎల్లంకి రజిని, ఎంపిడిఒ అల్లా ప్రకాష్, ఎస్ఐ ఎపి.శ్రీనివాసులు, ఎంఇఒ సావిత్రమ్మ, కెజిబివి ప్రిన్సిపల్ సౌజన్య మాట్లాడారు. చదువును ఎవరూ దొంగిలించలేరని, ఎంత చదువుకున్నామని ముఖ్యం కాదని తెలిపారు. భవిష్యత్తును ఎలా తీర్చిదిద్దుకోవాలో చదువు నేర్పిస్తుందని చెప్పారు. ప్రజాప్రతినిధులకు, ఉన్నతాధికారులకు కెజిబివి సిబ్బంది పుష్పగుచ్ఛాలతో ఘనంగా స్వాగతం పలికారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలు, ఫాతిమా ఇంగ్లీష్ మీడియం పాఠశాల, విజయ విట్టల ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. **నందవరం** కెజిబివిలో టీచర్స్, పేరెంట్స్ సమావేశం ప్రిన్సిపల్ శైలజ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎస్ఐ కేశవ్, ఎంపిడిఒ పుల్లయ్య, ఎంఇఒ రఘునాథ్, వైద్యాధికారిణి రేవతి, విద్యా కమిటీ ఛైర్మన్ భీమన్న ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రిన్సిపల్ శైలజ ఆధ్వర్యంలో అతిథులు, విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు, విద్యార్థులు స్వాగతం పలికారు. అనంతరం సభ నిర్వహించారు. వారు మాట్లాడుతూ... ఈ సంవత్సరం 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లో మంచి ఉత్తీర్ణతను సాధించి మండలంలోనే కెజిబివి మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ... కెజిబివి ఏర్పడిన కొత్తలో గ్రామ గ్రామాన తిరిగి విద్యార్థులను చేర్పించుకునే వారమని, ఇప్పుడు స్కూల్‌లో చేరటానికి వందల మంది ఎదురుచూస్తున్నారని తెలిపారు. **ఆస్పరి** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్ ఇన్‌ఛార్జీ ప్రధానోపాధ్యాయులు నిర్మల అధ్యక్షతన నిర్వహించారు. తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డి, ఎంఇఒ రాజేంద్ర ప్రసాద్, ముఖ్యఅతిథులుగా డిప్యూటీ ఎంపిడిఒ విజయభాను, సర్పంచి రాధమ్మ, బిజెపి ఆలూరు ఇన్‌ఛార్జీ వెంకట రాముడు, జిల్లా కెడిసిసి బ్యాంకు మాజీ డైరెక్టర్ రాఘవేంద్ర హాజరయ్యారు. రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ భీమేష్, విఆర్‌ఒలు గోవిందు రాజు, అల్లా బకాష్, టిడిపి నాయకులు సంజప్ప, రంగనాథ్, సతీష్, మారేష్, విద్యా కమిటీ ఛైర్మన్ తాయన్న పాల్గొన్నారు. **కౌతాళం**లో ఆత్మీయ సమావేశాలు ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు ఘనంగా నిర్వహించాయి. టిడిపి సీనియర్ నాయకులు ఉల్లిగయ్య, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బసప్ప, సురేష్ నాయుడు, సతీష్ నాయుడు, వెంకటపతి రాజు, రాజానందు, సిద్దు, సోమన్న, భీమయ్య పాల్గొన్నారు. అలాగే ప్రతిభ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో మెగా పేరెంట్స్ డేను పండగల నిర్వహించారు. విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులతో మొక్కలు నాటడం, ఆటలు ఆడడం, విద్యాభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. సయ్యద్ దూద్ బాష, ప్రధానోపాధ్యాయులు జ్ఞానేశ్వరి పాల్గొన్నారు. **ఆలూరు**లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం ఎస్ఎంసి కమిటీ ఛైర్మన్ విశ్వేశ్వరయ్య అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా ఎంఇఒ-2 చిరంజీవి రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఇంటర్, పదిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, తల్లిదండ్రులను శాలువాతో సన్మానించారు. 6 నుంచి 10వ తరగతిలో చదువులో ప్రతిభ కనబరచిన మొదటి, రెండో బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ప్రిన్సిపల్ రాఘవరావు, వైస్ ప్రిన్సిపల్ వీరేష్ పాల్గొన్నారు.

ఆదోనిలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే పార్థసారథి

ఆదోనిలో మాట్లాడుతున్న గుడిసె కృష్ణమ్మ

మంత్రాలయం

చిప్పగిరి

కోసిగి : శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న సిబ్బంది

గోనెగండ్ల

నందవరం

కౌతాళం

ఆస్పరి

ఆలూరులో మాట్లాడుతున్న ఎంఇఒ

కోలుకోలేక రైతు మృతి

ప్రజాశక్తి - నందవరం

పురుగు మందు తాగి చికిత్స పొందుతూ కోలుకోలేక రైతు మృతి చెందిన ఘటన గురువారం చోటు చేసుకుంది. ఎస్ఐ కేశవ్ వివరాల మేరకు... ఎమ్మిగనూరు పట్టణం ఎస్ఎంటి కాలనీకి చెందిన మాల నాగేంద్ర కుమారుడు మాల సలవాడి వరప్రతాప్ (30) పంటలు సరిగా పండక, అప్పుల బాధ తాళలేక జీవితంపై విరక్తి చెంది ఈనెల 8న నందవరం మండలం ముగతి గ్రామ శివారులోని ఇటుకల బట్టి దగ్గర పురుగు మందు తాగారు. చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కోలుకోలేక గురువారం మృతి చెందారు. తండ్రి మాల నాగేంద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

ప్రజాశక్తి - ఆస్పరి

మండలంలోని నగరూరు గ్రామ ఎంపిపిఎస్ (ఎస్‌డబ్ల్యు) విద్యార్థులకు సర్పంచి సావిత్రమ్మ, మాజీ ఎంపిటిసి మురళీ మోహన్ 75 భోజనం ప్లేట్లను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దాతలు, ప్రభుత్వం అందించే సహాయ, సహకారాలను అందిపుచ్చుకుని విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానానికి ఎదిగాలని తెలిపారు. పాఠశాలకు సహాయం అందించిన దాతలకు ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్ అభినందనలు తెలిపారు. విద్యా కమిటీ ఛైర్మన్ రాఘవ, ఎంపిటిసి శంకరప్ప, ఉప సర్పంచి సత్యన్న, ఉపాధ్యాయులు అరుణ, నాగరాజు, గ్రామ పెద్దలు భీమన్న, నరసన్న, మహాదేవప్ప, రాముడు, నరసింహులు పాల్గొన్నారు.

బిఎల్‌ఒలు విధులు సక్రమంగా నిర్వహించాలి

- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అజయ్ కుమార్

ప్రజాశక్తి- దేవనకొండ

మండలంలోని బిఎల్‌ఒలు విధులను సక్రమంగా నిర్వర్తించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అజయ్ కుమార్ సూచించారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బిఎల్‌ఒలకు శిక్షణ నిర్వహించారు. తహశీల్దార్ రామాంజనేయులు, ఆలూరు ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ దీప, ఆర్ఐ విజయ్ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ రవికుమార్, విఆర్‌ఒలు ఆనంద్ కుమార్, దాదావలీ, మునీర్, సుంకన్న, రాజన్న, హరికృష్ణ, జాకీర్, పంచాయతీ కార్యదర్శులు శివశంకర్ సింగ్, తులసి, మోహిని, సునీత పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి - ఆస్పరి

ప్రజలపై భారాలు మోపే విద్యుత్ స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి బాలకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని కైరుప్పలలో స్మార్ట్ మీటర్లు బిగించరాదని సిపిఎం ఆధ్వర్యంలో కరపత్రాలు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని, విద్యుత్ చార్జీలను తగ్గించి, అదాని కంపెనీ ఒప్పందాన్ని విరమించుకోవాలని కోరారు. ఈ నెల 14న ఆస్పరిలో విద్యుత్ కార్యాలయం ఎదుట చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి రవి, డివైఎఫ్ఐ నాయకులు శ్రీకాంత్, సభ్యులు వెంకటేష్, హుస్సేని పాల్గొన్నారు.

ఆస్పరిలో కరపత్రాలు పంచుతున్న సిపిఎం నాయకులు

ఆదోనిలోని వైఎస్ఆర్ కాలనీ, ప్రకాష్ నగర్‌లో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కృష్ణమూర్తి కరపత్రాలు పంపిణీ చేస్తూ విద్యుత్ స్మార్ట్ మీటర్ల వల్ల కలిగే ఇబ్బందులను ప్రజలకు వివరించారు. ఈనెల 14న విద్యుత్ కార్యాలయం ముందు జరుగు ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ కోరారు.

ఆదోనిలో కరపత్రాలు పంచుతున్న సిపిఎం నాయకులు

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

కర్నూలు నగరంలో శుక్ర, శనివారాల్లో జరగనున్న డివైఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఎం.ఉచ్చీరప్ప కోరారు. గురువారం సిఐటియు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించేందుకు జిల్లా మహాసభల్లో చర్చించి తీర్మాణాలు చేస్తున్నట్లు తెలిపారు. డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు చిరంజీవి, వీరేష్, రమేష్, కార్యకర్తలు హనుమంతు రెడ్డి, గర్జప్ప, తాయన్న, మోహన్ రెడ్డి, చిన్న, హరి, రామాంజి, ధనుంజయ్, దివాకర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డివైఎఫ్ఐ నాయకులు

డప్పు కళాకారుల పింఛను పెంచాలి

- ఎపిడికెఎస్ జిల్లా కార్యదర్శి కరుణాకర్

ప్రజాశక్తి - నందవరం

డప్పు కళాకారుల పింఛను వయస్సు 45 ఏళ్లకు తగ్గించాలని, పింఛను రూ.7 వేలకు పెంచాలని ఎపిడికెఎస్ జిల్లా కార్యదర్శి బి.కరుణాకర్ డిమాండ్ చేశారు. గురువారం ఎంపిడిఒ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టి, సీనియర్ అసిస్టెంట్ కృష్ణమూర్తికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. డప్పు కళాకారుల పింఛను ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను ప్రారంభించాలని కోరారు. అలాగే నందవరంలోని 3వ సచివాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం నందవరం సొసైటీ కార్యాలయ ఆవరణలో డప్పు కళాకారుల సమావేశం కరుణాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎపిడికెఎస్ మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా జయరాజు, కార్యదర్శిగా చిన్న రాజు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా నది కైరవాడి ప్రసాద్, నందవరం ఈరన్న, సహాయ కార్యదర్శులుగా నాగలదిన్నె బతకప్ప, తిమ్మప్ప, నందవరం ఈరన్న, కోశాధికారిగా పి.నరసింహులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చర్మకార వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఆంథోని పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మాట్లాడుతున్న రామన్న

నిరుద్యోగ సమస్యలపై పోరాటాలు

- డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న

ప్రజాశక్తి - మంత్రాలయం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతను మోసం చేస్తున్నాయని, నిరుద్యోగ సమస్యపై యువత పోరాటాలకు సిద్ధం కావాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ పెద్దకడబూరు మండల 3వ మహాసభలు బుధవారం రాత్రి ముచ్చిగిరి గ్రామంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల నిరుద్యోగం ప్రమాదకర స్థాయికి చేరిందని తెలిపారు. నిరుద్యోగ భృతి గురించి కూటమి ప్రభుత్వం ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో యువత అవినీతికి వ్యతిరేకంగా, వారసత్వ రాజకీయాలు వ్యతిరేకంగా పోరాడాలని కోరారు. అనంతరం డివైఎఫ్ఐ మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఈ.నాగిరెడ్డి, కార్యదర్శిగా జె.రాజు, ఉపాధ్యక్షులుగా శాంతిరాజు, మైనుల్లా, హుస్సేన్, వంశీ, గురుమూర్తి, ధనుంజయ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా మెజేప్, సత్య, ఏసు, వీరేష్, రాజ్ కుమార్, అశోక్, మరో 35 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

రికార్డులు లేకపోతే జరిమానా : సిఐ

ప్రజాశక్తి - ఆదోని

రికార్డుల్లేకుండా వాహనాలు రోడ్డుపై నడిపితే జరిమానా విధిస్తామని ట్రాఫిక్ సిఐ గంట సుబ్బారావు హెచ్చరించారు. గురువారం ఆదోని డీఎస్పీ హేమలత ఉత్తర్వుల మేరకు పట్టణంలోని భీమాస్ సర్కిల్ దగ్గర విసిబుల్ పోలీసింగ్‌లో భాగంగా వాహనాల తనిఖీ చేపట్టారు. రికార్డులు లేని వాహనాలకు జరిమానాలు విధించారు. వాహన దారులు వాహనాన్ని నడిపేటప్పుడు కలిగి ఉండాల్సి రికార్డులు, పాటించాల్సిన నిబంధనలపై అవగాహన కల్పించారు.

మునీశ్వరి ఎడుకేషనల్ ట్రస్ట్ ద్వారా బహుమతులు

ప్రజాశక్తి - చిప్పగిరి

బహుమతులు అందజేస్తున్న సభ్యులు

చదువులో మంచి ప్రతిభ, 10వ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు మునీశ్వరి ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. గురువారం ఆయా పాఠశాలల్లో ప్రత్యేక ప్రోత్సాహక బహుమతుల ప్రధానోత్సవ సభను నిర్వహించారు. మునీశ్వర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిర్వాహకులు బంటనహాల్ గ్రామానికి చెందిన బి.ఈశ్వరమ్మ, బి.మునెప్ప దంపతులు, వారి కుమారులు డాక్టర్ బి.రంగనాథ్, బి.రాజశేఖర్, బి.రాము, బి.రవళి సహకారంతో పరీక్షల్లో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. మునీశ్వర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ బి.రంగనాథ్ మాట్లాడుతూ... పరీక్షల్లో మరింత పోటీతత్వం, మంచి ఉత్తీర్ణత సాధించాలని ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు లతీఫ్, ఏకాంబరి పాల్గొన్నారు.

శ్రీమఠానికి రెండు బ్యాటరీ వాహనాలు విరాళం

ప్రజాశక్తి - మంత్రాలయం

శ్రీరాఘవేంద్రస్వామి మఠానికి భక్తులు 2 బ్యాటరీ వాహనాలను విరాళంగా అందజేశారు. గురువారం బెంగళూరుకు చెందిన ఎంఎస్.రామయ్య ఫౌండేషన్ వారు భక్తుల సౌకర్యార్థం విరాళంగా ఇచ్చారు. రాఘవేంద్రస్వామి దర్శనార్థమై వచ్చిన వృద్ధులు, అంగవైకల్యం గల వారికి ఉపయోగపడే విధంగా చూడాలని దాతలు కోరారు. వాహనాలకు పూజలు నిర్వహించి దాతలను పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు ఫల మంత్రాక్షతలు అందజేసి ఆశీర్వదించారు.

వాహనాలు అందజేస్తున్న దాతలు

వర్షాకాలంలో నీటి కష్టాలు..!

ప్రజాశక్తి - హోళగుంద

హోళగుంద బీసీ కాలనీలో తాగునీటి సమస్య నెలకొంది. కాంట్రాక్టర్, జేఈ, సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్ల నీటి ఎద్దడి నెలకొంది. ప్రజలు నీటి కోసం ఫిల్టర్ బెడ్ వద్దకు వస్తే నీళ్లు లేక వెలవెల పోయింది. నీటిని ఎక్కడి నుంచి తీసుకురావాలని అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని హోళగుందలో నెలకొన్న నీటి ఎద్దడిని నివారించాలని ప్రజలు కోరారు. 13 రోజుల నుంచి బీసీ కాలనీలో నీటి ఎద్దడి నెలకొంది.

IN THE COURT OF THE IInd. CIVIL JUDGE (JUNIOR DIVISION) :: ADONI.
O.S. No. 321/2024.

Between:
D. Abdul Basheer. ...Plaintiff.
AND
M.D. Reshma. ...Defendant.

SUMMONS TO DEFENDANT.

To M.D. Reshma,
D/o Mohammed Shafi (RTC).
Wife of D. Abdul Basheer,
D. No. 22/123, Karvanpet,
Now residing at D. No. 21/43-3,
SKD Colony, ADONI.

Whereas the above named Plaintiff filed the above Suit against the Defendant for restoration of conjugal rights of the Plaintiff with a request to come and join the Plaintiff and to discharge all marital obligations.

You are hereby directed to appear before this Hon'ble Court either directly or through Counsel on 28-08-2025 at 10.30 A.?. Failing which, the matter will be decided in your absence.

By Order of the Court.
K. SHOUKAT TABREZ,
ADVOCATE FOR PLAINTIFF.
ADONI.

Place: ADONI.
Date: 08-07-2025.